

రామంతాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## ఎర్రబెల్లి కోసం హైదరాబాద్‌లో ప్రచారం

దేవరుప్పుల, నవంబర్ 19 : పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి గెలుపును కాంక్షిస్తూ మండలంలోని బంజరకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు హైదరాబాద్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బంజరకు చెందిన కొందరు ఓటర్లు హైదరాబాద్‌లో వివిధ వృత్తులు చేస్తూ జీవిస్తుండగా వారి ఓట్లు బంజరలో గ్రామంలో ఉన్నాయి. ఈ క్రమంలో బంజర బీఆర్‌ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గడ్డం ఎల్లయ్య నేతృత్వంలో ఆదివారం హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో తిరిగి ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కారు గుర్తుకు ఓటేసి ఎర్రబెల్లిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల నాయకులు మాలోత్ మధుసూదన్‌నాయక్, ఉపసర్పంచ్ యెండగుజ్జుల శేఖర్, యూత్ అధ్యక్షుడు ప్రదీప్, ఉపాధ్యక్షుడు భిక్షపతి, రైతు కోఆర్డినేటర్ కేలోత్ రాజు ఉన్నారు.



హైదరాబాద్‌లో సమావేశమైన పెదమడూరు గ్రామస్తులు

## 'ఎర్రబెల్లి'కి మద్దతుగా సమావేశం

దేవరుప్పుల : పెదమడూరు గ్రామానికి చెందిన పలువురు హైదరాబాద్‌లో వివిధ పనులు చేస్తూ జీవిస్తున్నారు. వారంతా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు ఓటెయ్యనున్నట్టు తెలిపారు. వందలాది మంది హైదారబాద్‌లో ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో మంత్రి ఎర్రబెల్లి సహకారంతో అనూహ్య అభివృద్ధి జరిగిందన్నారు. తామంతా ఎర్రబెల్లికి మద్దతుగా నిలిచి కారు గుర్తుకు ఓటేస్తామని తెలిపారు. గ్రామానికి చెందిన పార్టీ యువజన నాయకులు బబ్బూరి శ్రీకాంత్, ఎంపీటీసీ పానుగంటి గిరి, ఉపసర్పంచ్ మానుపాటి వెంకటేశ్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు నల్ల ఉమేశ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు బండారు రాములు, నారెడ్డి సంజీవరెడ్డి, యువజన నాయకుడు కృష్ణ, సంపత్‌ల ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది.



బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

## మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరికలు

రాయపర్తి, నవంబర్ 19 : మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లో చేరారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ గ్రామశాఖ ఉపాధ్యక్షుడు లకావత్ శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు లకావత్ హుస్సేన్, లకావత్ జీవిందర్, సుమన్, చిక్ల ఉన్నారు.

# రైతు వ్యతిరేకి కాంగ్రెస్

- మోసాల కాంగ్రెస్‌ను నమ్మకండి
- బీఆర్‌ఎస్ పాలనలోనే అభివృద్ధి
- మూడు గంటల కరెంట్ కావాలా.. మూడు పంటల బీఆర్‌ఎస్ కావాలా..?
- అభివృద్ధి చేశా...ఆశీర్వదించండి..
- బీఆర్‌ఎస్ పాలకుర్తి అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి రూరల్, నవంబర్ 19 : రైతు వ్యతిరేకి అయిన కాంగ్రెస్ రైతాంగానికి మూడు గంటల కరెంట్ చాలంటుందని, టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతుల పాలిట రాక్షసుడని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, నీటి సరఫరాల శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని శాతాపురం, ఈరవెన్ను, గూడూరు, బమ్మెర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లికి ఆయా గ్రామాల ప్రజలు బీఆర్‌ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. మహిళలు కోలాటాలు, బతుకమ్మలు, బోనాలు, డప్పుచప్పుళ్లతో ఘనస్వాగం పలికారు. పల్లెలన్నీ ఏకమై కదిలి వచ్చాయి. గ్రామాల్లో కారుజోరుతోపాటు జనహోరు సాగింది. రేలారే గంగా, జబర్దస్త్ రాజమౌళి, కనకవ్వ మాటలు పాటలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ మోసాల కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మవద్దని సూచించారు. బీఆర్‌ఎస్ పాలన సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. కాంగ్రెస్ నాయకులు టీ పీసీసీ అధ్యక్షుడు రైతాంగానికి మూడు గంటల కరెంట్ ఇస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 10హెచ్‌పీ మోటర్లు రైతాంగానికి ఎవరు కొనియాలని ప్రశ్నించారు. 24గంటల నాణ్యమైన కరెంట్ ఇచ్చే కేసీఆర్ కావాల్నా...మూడు గంటల కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ కావాల్నో...? రైతులు ఆలోచించుకోవాలన్నారు. కొందరు కాంగ్రెస్ వాళ్ల దగ్గర డబ్బులు తీసుకొని రాజకీయ బ్రోకర్లుగా మారారని మండిపడ్డారు. రాజకీయ బ్రోకర్లను తరిమికొట్టాలన్నారు. 40ఏళ్లుగా ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్నానన్నారు. కొత్తగా అమెరికా నుంచి వచ్చిన వారికి ప్రజల కష్టసుఖాలు ఏం తెలుసని ప్రశ్నించారు. నియోజకవర్గ ప్రజలకు ఆపద సమయంలో అండగా ఉన్నానన్నారు. కరోనా కష్ట కాలంలో ప్రజలకు సేవ చేశానని చెప్పారు. సొంత డబ్బులతో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు ద్వారా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ఇప్పించానన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచాక అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తానన్నారు. గ్రామాల్లో కోతులను పట్టిస్తానన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేశానన్నారు. రాబోయే రోజుల్లో రైతు బంధు రూ.16వేలు అందిస్తామన్నారు. కూలీలకు నెలకు రూ.3వేలు అందజేస్తామన్నారు. రేషన్ బియ్యం సన్న బియ్యం ఇస్తామన్నారు. అన్ని గ్రామాలను అభివృద్ధి చేసిన తనను భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి ఎర్రబెల్లి కోరారు.

### భారీ మెజార్టీతో గెలిపించాలి: ఉషాదయాకర్‌రావు

15 ఏళ్లుగా మీకు దయాకర్‌రావు తెలుసు.. ఆయన చేసిన మంచి పనులూ తెలుసు.. ఒక్కసారి వీటిని గుర్తు చేసుకుని కారు గుర్తుకు ఓటు వేసి మళ్లీ ఎర్రబెల్లి దయాకర్‌రావును గెలిపించడంతోపాటు కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా నిలుపాలని ఎర్రబెల్లి దయాకర్‌రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషాదయాకర్‌రావు ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తే తెలంగాణ ప్రజలకు మంచి భవిష్యత్ ఉంటుందనారు. పార్టీ మారే నాయకులను నమ్మి వారి వెంట వెళ్ల వద్దని సూచించారు. ఒక్క ఫోన్ కొడితే అందుబాటులో ఉండే దయన్నను ఆదరించాలన్నారు. రాష్ట్రంలోనే అభివృద్ధిలో 4వ స్థానంలో పాలకుర్తి నియోజకవర్గాన్ని నిలిపిన దయాకర్‌రావును అందరు ఆశీర్వదించాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, ఎఫ్‌ఎస్‌సీఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డి, పాలకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ మదార్, రైతు బంధు సమితి మండల కో ఆర్డినేటర్ వీరమనేని యాకాంతారావు, కారుపోతుల వేణు, సర్పంచ్ ముస్కు నిర్మల చంద్రబాబు, జరుపుల మోజీ బాలునాయక్, ఎంపీటీసీలు కొడిశాల యాదగిరి, చెరిపెల్లి రాజేశ్వరీవిజయ్‌కుమార్, బానోత్ చత్రూనాయక్, వైఎస్ ఎంపీపీ దార శారదాశంకరయ్య, ఉపసర్పంచులు మారుజోడు సంతోష్‌కుమార్, వడ్లకొండ అరుణ, గ్రామశాఖ అధ్యక్షులు తోడేటి ఎల్లయ్య, అనుముల నర్సయ్య, పులి ఐలోని, బత్తిని గోపాల్, నల్ల మహేందర్, రంగినేని సత్యనారాయణరావు, నక్క నాగయ్య, గుగ్గిళ్ల యాకయ్య, గుగ్గిళ్ల ఎల్లయ్య, లొంక ఐలయ్య, జ్యోతి యాదగిరి, గజ్జి సంతోష్‌కుమార్, మాచర్ల అనిల్ పాల్గొన్నారు.



శాతాపురంలో మహిళలతో కలిసి కోలాటం ఆడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



ఈరవెన్నులో వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

## ఎర్రబెల్లికి బెస్ట్‌ఫ్రెండ్స్ సొసైటీ మద్దతు



మంత్రికి మద్దతు తెలుపుతున్న బెస్ట్‌ఫ్రెండ్స్ సొసైటీ సభ్యులు

కొడకండ్ల, నవంబర్ 19 : మండలకేంద్రానికి చెందిన బెస్ట్‌ఫ్రెండ్స్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు అరుణ్, గోపాల్, కొండ్రాతి నరేశ్, చిలుసాని రవి, చెరుకు సంధ్యారాణి మిగతా సభ్యులు పాలకుర్తి నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావును ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు పలికారు. మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ అసీఫ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున దయాకర్‌రావు సమక్షంలో వారంతా బీఆర్‌ఎస్‌లో చేరారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేసిన అభివృద్ధికి తాము ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.

## 'నేల లేని దేశం' పుస్తకావిష్కరణ

హనుమకొండచౌరస్తా, నవంబర్ 19: 'నేల లేని దేశం' కవిత్వ పుస్తకావిష్కరణ, కవి సమ్మేళనాన్ని ఆదివారం తెలంగాణ రచయితల వేదిక(తెరవే) ఆధ్వర్యంలో హనుమకొండ చౌరస్తాలోని రాగన్నదర్వాజ వద్ద ఎస్టీయూ సమావేశ మందిరంలో నిర్వహించారు. తెరవే జిల్లా అధ్యక్షుడు సాదు మహేందర్ సభాధ్యక్షత వహించగా, పుస్తక ఆవిష్కర్త ముఖ్య అతిథిగా కవి, ప్రపంచ శాంతి సంఘం వ్యవస్థాపకుడు మహ్మద్ సిరాజుద్దీన్, గౌరవ అతిథులుగా పల్లేరు వీరస్వామి, శ్రీరంగ స్వామి, జిలుకర శ్రీనివాస్, కోడెం కుమార స్వామి, నల్లెల్ల రాజయ్య పాల్గొని పాలస్తీనా సంఘీభావ సందేశాలిచ్చారు. పాలకుమార స్వామి, రాజు దేవర, నిధి బ్రహ్మాచారి, పిట్ట సాంబయ్య, చిలువేరు అశోక్, అమృతరాజ్, బండారి సుజాత, సీపీఐ రాజమౌళి, పోరిక ఉదయ్‌సింగ్, రంజిత్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై భారీగా చేరికలు

### ఆరోగ్యశ్రీ ట్రస్ట్ రాష్ట్ర చైర్మన్ సుధాకర్‌రావు

తొర్రూరు, నవంబర్ 19 : బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో భారీగా చేరుతున్నారని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ రాష్ట్ర చైర్మన్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్ సుధాకర్‌రావు తెలిపారు. మండలంలోని అమ్మాపురం, గుర్తూరు గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మాపురం గ్రామానికి చెందిన బీఎస్పీ, కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి నాయకులు, యువకులు సర్పంచ్ కడెం యాకయ్య, ఎంపీటీసీ డొనుక ఉప్పలయ్య, బీఆర్‌ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్దం వీరారెడ్డి, వీరభద్రరావు, జయసింహారెడ్డిల ఆధ్వర్యంలో ఆరోగ్యశ్రీ ట్రస్ట్ రాష్ట్ర చైర్మన్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.సుధాకర్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రావు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మూడో సారి బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. పాలకుర్తిలో అత్యధిక మెజార్టీతో ఎర్రబెల్లి దయాకర్‌రావును గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో బీఎస్పీ మండల ఉపాధ్యక్షుడు గూడెల్లి కృష్ణమూర్తి, నాయకులు కందుకూరి రవి, గూడెల్లి చింటూ, డొనుక సైదులు, బ్రహ్మయ్య, సందీప్, శ్రీకాంత్, ఏకాంబరం, కాంగ్రెస్ పార్టీ మహిళా సంఘం అధ్యక్షురాలు బానోత్ కౌసల్య, బీజేపీ యూత్ నాయకుడు కల్యాణి సైదులు, తూర్పాటి లక్ష్మణ్, కడెం సైదులు, తూర్పాటి సంజయ్, గంధం సునీల్ ఉన్నారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఆరోగ్యశ్రీ ట్రస్ట్ రాష్ట్ర చైర్మన్ సుధాకర్‌రావు

కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, రాష్ట్ర, మండల నాయకులు లింగాల వెంకటనారాయణ గౌడ్, ప్రమోద్, జలగం శ్రీనివాస్, అమ్మాపురం ఇన్‌చార్జి దొంగరి శంకర్, మాజీ ఎంపీటీసీ కొత్తూరు బ్రహ్మయ్య, సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, కొత్తూరు రమేశ్, సోమ్లానాయక్, మార్క శ్రీనివాస్, గట్టు నవీన్, మాచర్ల వెంకన్న, ఎల్లయ్య, సైదులు, వెంకటేశ్, నాగేశ్ పాల్గొన్నారు.